# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 12 నవంబరు, 2025 | పేజీలు : 08


## భూ సేకరణ ప్రక్రియ పూర్తి



మెయిన్‌లో



## ఖాళీ ఉన్న పోస్టులు భర్తీ చేయాలి

### పాలిటెక్నిక్ జెఏసి చైర్మన్ మేకల అక్షయ్ కుమార్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రిన్సిపాల్, శాఖాధిపతి, ఆఫీస్ సూపరిండెంట్స్, హాస్టల్ మేనేజర్స్ పోస్టులు ఖాళీగా ఉండి అదనపు భాధ్యతలతో ఆయా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని పాలిటెక్నిక్ జెఏసీ చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ అన్నారు. మరోవైపు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయా సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండకపోవడం కారణంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున విద్యార్థుల, ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తీకి సంబంధిత సాంకేతిక విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తరువాయి 2లో

### నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి

# సర్దార్ వల్లభాయి పటేల్

### దిగ్విజయంగా మూనిటీ మార్క్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**ప్రజాపక్షం/ములుగు:** నవభారత నిర్మాణం కో సం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్ధార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ వరంగల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సర్ధార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి ఐక్యత పాద యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్ధార్ పటేల్ కృషి చేశారన్నారు. భారతదేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకటాతిపై నడిపించిన మహానీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే తరువాయి 2లో

### వంటిమామిడిలో
### ఒకే కూర వండటంపై ఆగ్రహించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హైమావతి మంగళవారం అకస్మీకంగా తనిఖీ చేశారు. వంట గదికి వెళ్లి మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలిస్తూ రోజు మెనుప్రకారం రుచికరంగా ఉండాలని. వంట గది పరిసరాలను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు చదువు, భోజన విషయంలో ఏలాంటి కొరత లేకుండ చూసుకోవాలన్నారు. పాఠశాల ప్రాంగణం శుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. తరగతి గదికి వెళ్లి కాసేపు విద్యార్థులతో పలకరించారు. అన్ని సబ్జెక్ట్స్ పైన పట్టు సాధించాలన్నారు. సమయం వృధా చేయకుండ ఒక లక్ష్యం పెట్టుకొని చదవాలని విద్యార్థులకు సూచించారు. కఠిన సబ్జెక్టులను ఎక్కువ ఫోకస్ పెట్టి ఎక్కువ సార్లు చదివితే పట్టు సాధించవచ్చునన్నారు. ఏలాంటి డౌట్లు వచ్చిన ఉపాధ్యాయులకు తెలిపి పరిష్కరించుకోవాలని తెలిపారు.

**వంటిమామిడి పాఠశాల ప్రధానోపా-ధ్యాయురాలుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్**

:ములుగు మండల వంటిమామిడి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ హైమావతి సందర్శించారు. మర్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మెనుప్రకారం కాకుండ కేవలం అన్నం, ఒక కూర మాత్రమే వండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంబారు లేకుండ ఒక్క కూర విద్యార్థులకు సరిపోతుందా అని ప్రధానోపాధ్యాయుడిపై కలెక్టర్ మండిపడ్డారు. తప్పనిసరిగా మెను పాటించాలని లేని యేడల కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## క్షీరసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ హైమావతి







2 లో

### మక్కల కొనుగోలును
## మరింత వేగవంతం

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

# తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ వన్ ప్రాజెక్టును సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ

**ప్రజాపక్షం/మల్హర్:** తాడిచర్ల 1 కోల్ బ్లాక్ ఓపెన్‌కాస్ట్ మైన్‌కు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ తెలిపారు. మంగళవారం జన్కో సీఎండీ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్, కోల్ డైరెక్టర్లుతో కలిసి తాడిచర్ల1 కోల్ బ్లాక్ ఓపెన్‌కాస్ట్ మైన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మైనింగ్ కార్యకలాపాలు, ఉత్పత్తి ప్రక్రియ, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ చర్యలు వంటి అంశాలను పరిశీలించారు. మైనింగ్ ప్రాంతం నుండి తాడిచర్ల గ్రామాన్ని, వాహన ప్రాంగణం, యంత్రాలను, ఫీడర్ బ్రేకర్ పరిశీలించారు. భూసేకరణకు సంబంధించిన పరిహారం పంపిణీ, పునరావాస చర్యలు వంటి విషయాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఎంఆర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. భూసేకరణ, పునరావాస చర్యలు న్యాయబద్ధంగా,




పారదర్శకంగా, వేగంగా పూర్తిచేయాలని సూచించారు. అనంతరం తాడిచర్ల నుండి కేటీపీపీ వరకు కన్వేయర్ బెల్ట్ నిర్మాణం, రవాణామార్గం, దూరాబారాలపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెన్కో సి.ఎం.డి హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మగారు పాల్గొన్నారు. అధికారులు కన్వేయర్ బెల్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, రహదారి మార్గం, భద్రతా చర్యలు మరియు అవసరమైన నిర్వహణ ప్రక్రియపై వివరాలు అందించారు. కన్వేయర్ బెల్ట్ నిర్మాణం పూర్తయితే రహదారి రవాణాపై భారం తగ్గి సమర్థవంతంగా బొగ్గు పంపిణీ జరుగుతుందని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా రానున్న రోజుల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా జరగాలని ఆయన సూచించారు. కెటిపిపిలో 28 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో థర్మల్ డైరెక్టర్ రాజశేకర్ రెడ్డి, కోల్ డైరెక్టర్ రాగ్యా, విద్యుత్తు శాఖ ఈడి లక్ష్మయ్య, కెటిపిపి సీఈ ప్రకాష్, ఎస్ ఈ ముత్యాల రావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, తహసీల్దార్ రవి కుమార్, ఏఎంఆర్ సియండి మహేశ్వర్ రెడ్డి, సిఈఓ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఏ ప్రభాకర్ రెడ్డి, కె ఎస్ ఎన్ మూర్తి, ప్రతి నిధులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్

(మొదటి పేజీ తరువాయి)

ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025 అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించడమే ఒక కార్యక్రమమని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటు దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతి జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈ రోజు ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, డివైఎస్ఓ సర్దార్ సింగ్, సూపరింటిండెంట్ బానోతు దేవిలాల్, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నామినేటెడ్ సభ్యులు రమేష్, హరీష్, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు సుమారు 1000 మందికి పైగావిద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు




**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 40 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏటూరు, ముప్పనపల్లి గ్రామ పరిధిలో పక్కా సమాచారం మేరకు చిట్టిబత్తుల గట్టమ్మ, తొంగరి సావిత్రి, బత్తిని వెంకటలక్ష్మి , బుద్దె ఇందిరాలు గుడుంబా విక్రయిస్తుండగా వారి వద్ద నుండి 40లీటర్ల గు డుంబా పట్టుకోవడం జరిగిందని, వారిని తహసీల్దారు ఎదుట బైండోవర్ చేసినట్లు తె లిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ గుడుంబా తయారు చేసిన, అమ్మిన క ఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, కానిస్టేబు ల్ ప్రవీణ్ లాల్, మహమ్మద్ పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పిఎం శ్రీవిద్యను అంగన్‌వాడీ కేంద్రంలో కొనసాగించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రీప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రంలోనే కొనసాగించాలని, అంగన్వాడీలకు కనీస వేతనం, పెన్షన్ చెల్లించాలని అంగన్వాడి కొడకండ్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు బిక్షం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈవో కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎం శ్రీవిద్యను, ప్రీ స్కూల్ విద్యను స్కూల్‌కు మార్చితే పిల్లలు అంగన్వాడి సెంటర్లో నిర్వహించే పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు కోల్పోతారన్నారు. కావున అంగన్వాడి కేంద్రంలోనే కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఉమ, శ్రావణి, భాగ్యలక్ష్మి , విజయలక్ష్మి , రజిత, నిర్మల, సుజాత, యాకలక్ష్మి , రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలి



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం** :తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏహెచ్ఎస్ కన్నాయిగూడెం పాఠశాలలో నిర్వహించారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టిడబ్ల్యూటియూ నిరంతరం కృషి చేస్తుందని గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడంతో ఉద్యోగులందరూ ప్రస్తుత ప్రజా ప్రభుత్వానికి సపోరు చేశారు. ఇప్పటి వరకు 22 నెలలు గడుస్తున్న ఏ ఒక్క ఉద్యోగికి అందజేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ఉద్యోగులకు రావాల్సిన ఐదు డిఏలను వెంటనే ప్రకటించి 45 శాతం తో పిఆర్సిని ప్రకటించాలని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తె లిపారు. ఏయూపిఎస్ తుపాకులగూడెం పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి అక్కడ నుండి విద్యార్థులను కెజిబివి కన్నాయిగూడెంకు పంపించాలనిన ఆలోచనలను విరమించుకునేలా ఐటిడిఏ అధికారులను చర్యలు చేపట్టాలని అన్నారు. పండిట్స్, పిఈటిల అప్‌గ్రేడేషన్ వెంబడి పరిష్కరించాలని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నల్లపోయిన కోటయ్య, జబ్బ రవి, రాష్ట్ర నాయకులు పొడేం కృష్ణ ప్రసాద్, నల్లబోయిన సమ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంకిడి రాజశేఖర్, ఏటూరునాగారం మండలాధ్యక్షుడు అన్నవరం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



**ప్రజాపక్షం/గూడూరు:** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అయిందని బిసి నినాదమే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు నాంది అని రాహుల్ ప్రియాంక గాంధీ సేన జిల్లా అధ్యక్షులు మాదాసు రమేష్ జోస్యం చెప్పారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో వచ్చిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజార్టీతో గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు,తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామనే నినాదమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పనిచేస్తుందని అందుకే కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు.గత బిఆర్ ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదని జూబ్లీహిల్స్ ప్రజలు టిఆర్ఎస్ నాయకత్వం నుండి విడుదల పోందేందుకు ఈ ఉప ఎన్నిక వల్ల అవకాశం వచ్చిందని అన్నారు.ఈ సర్వే చూసిన బీసి నివాదం వల్ల కాంగ్రెస్ జూబ్లీహిల్స్‌లో అధికారంలోకి వస్తుందని సర్వేలు చెప్తున్నాయని దీనిని చూసి ఓర్వలేని టిఆర్ఎస్ తమ అనుకూలమైన సర్వేలను చూపెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఏది ఏమైనా జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు సాధ్యమని అన్నారు.

## 13న పట్టుబడిన వాహనాలకు వేలం

**ప్రజాపక్షం/ తొర్రూరు :** గుడుంబా సంబంధిత కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 13న వేలం వేయనున్నట్లు తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ తెలిపారు. తొర్రూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలను ఈ నెల 13న ఉదయం 8 గంటలకు వేలం వేస్తామని తెలిపారు. వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్‌రావు ఆదేశానుసారం సహాయ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా సూపరింటెండెంట్ సమక్షంలో వేలం వేస్తామని సీఐ అశోక్ తెలిపారు. స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగే ఈ బహిరంగ వేలంలో ఆసక్తి కలవారు ముందస్తు యాభై శాతం ధరావత్తు చెల్లించి అర్హత కలిగిన గుర్తింపు పత్రాలతో వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

## ఫేక్ నంబర్లను వాడితే కఠిన చర్యలు తప్పవు

### సిఐ నరేష్ కుమార్

### ఫేక్ నెంబర్ ప్లేట్ కలిగిన వాహన దారుడుపై కేసు నమోదు



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :ఫేక్ నెంబర్లు పెట్టుకొని వాహనాలను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఫేక్ నెంబర్ ప్లేట్ పెట్టుకొని తిరుగుతున్న ఓ వాహనదారుడు పై మంగళవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వివరాలలోకెళితే.... మండలంలోని పెద్దాపూర్ కు చెందిన గట్టు వినోద్ తన బండి నెంబర్ TS 25 A 5921 తన నెంబర్ ప్లేట్‌ను భూపాలపల్లి కార్ల మార్క్స్ కాలనీకి చెందిన కలవేన మల్లేష్ తిరుగుతుండడాన్ని గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వాహనదారులు ఎవరైనా నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేసిన, ఫేక్ నెంబర్ ప్లేట్లు వాడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఖాళీ పోస్టులనులు భర్తీ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు చేపట్టి ఖాళీ పోస్టుల భర్తీకి కృషి చేయాలని, తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తోడ్పడాలని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జెఏసీ రాష్ట్ర ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్ మంగళవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మాట్లాడుతూ పత్రికా ప్రకటనను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విద్యార్థి జెఏసి నాయకులు దొడ్డిపల్లి కుమార్, పూదరి శ్రీకాంత్ పటేల్, బానోత్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలును మరింత వేగవంతం



**ప్రజాపక్షం/హనుమకొండ:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన మక్కల(మొక్కజొన్నల) కొనుగోళ్ల ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం నందనంలోని ఫార్మర్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ ( పిఏసిఎస్ )లో నిర్వహిస్తున్న మక్కల కొనుగోళ్ల ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. మక్కల కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు ఎంతమంది రైతులు మక్కలను తీసుకువచ్చారని, ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ఇంకా ఎంత పంట ఉత్పత్తి రానుందని, అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం పరిశీలించి కొనుగోలు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మొక్కజొన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. కేంద్రంలోనికి రైతులు తీసుకువచ్చిన మక్కలను పరిశీలించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సొసైటీ ద్వారా వరి ధాన్యము కొనుగోలును ప్రారంభించాలన్నారు. మక్కల కొనుగోలు కేంద్రానికి మక్కలను తీసుకువచ్చే రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఇంకా మొక్కజొన్న పంటలు వేసుకున్న రైతులు ఆన్లైన్లో నమోదు చేసుకోనట్లయితే వెంటనే వారి వివరాలు నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారికి సూచించారు. మొక్కజొన్నలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎఫ్ఎస్‌సీఎస్

**మార్ట్ ను సందర్శించిన కలెక్టర్**

ఐనవోలులోని నందనం ఫార్మర్స్ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ రూరల్ మార్ట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. మార్ట్ ద్వారా ఏయే వస్తువుల విక్రయాల ను చేపడుతున్నారనే వివరాలను నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, మార్క్ ఫెడ్ డిఎం శ్యామ్, మండల వ్యవసాయ అధికారి సునీల్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ రెండవ దశకు బిఎన్ రెడ్డి పేరు పెట్టాలని 19న ఇందిరా పార్క్ వద్ద ధర్నా



**ప్రజాపక్షం/హనుమకొండ:** తెలంగాణ ప్రజల విముక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటానికి నడుం బిగించి సర్వం త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యోధుల చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం సరైనది కాదని తక్షణమే ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని భారత మార్క్స్ కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) (యంసిపిఐయు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి హెచ్చరించారు. యంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశకు నామకరణం చేయాలని, సూర్యాపేట జిల్లా బి.యన్.రెడ్డి జిల్లాగా మార్చాలని, ట్యాంక్ బండ్ పై బి.యన్.రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నా ప్రచార కరపత్రాలను హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసా రెడ్డి మాట్లాడుతూ ఆనాడు నైజాం రజాకార్ల చేతిలో బంది అయిన తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసి భూమి బుక్తి కై సాయుధ పోరాటానికి నాంది పలికి నాయకత్వం వహించిన పోరాటయోధుల చరిత్రను స్ఫూర్తి కలిగే విధంగా చరిత్ర పుటల్లో లిఖించి వారి ఆదర్శాలను త్యాగాలను పోరాట గాధలను గుర్తించుకునే విధంగా చేయాల్సిన పాలకులు చరిత్రను వక్రీకరించే చర్యలకు పూనుకోవడం దారుణం అన్నారు. అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఆది నుంచి అంతం వరకు ముందుండి నడిపించిన గొప్ప యోధుడు అని ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రజలకు సాగు త్రాగు నీటి కోసం ఎస్సారెస్పీ జలాల సాధన కోసం ఎంతో పరితపించి అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలువంచి సాధించాడని అలాంటి వీరుల త్యాగాలు ఆదర్శాలు నేటి సమాజానికి ఎంతో అవసరమైనప్పటికీ ప్రభుత్వాలు గుర్తించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులకు యోధులకు చరిత్రలో ప్రత్యేక గుర్తింపు కలిగించే విధంగా భవిష్యత్తు తరాలకు చరిత్రను అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా కామ్రేడ్ బి ఎన్ రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశకు నామకరణం చేయాలని సూర్యాపేట జిల్లాకు బి ఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలని ట్యాంక్ బండ్ పై కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టినట్టు వామపక్ష ప్రజాసంఘాల రాష్ట్ర నేతలను ఆహ్వానిస్తున్నట్లు ప్రజల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, చీపురు ఓదయ్య, జిల్లా కమిటీ సభ్యులు కూతురు ఇంద్రారెడ్డి, పార్టీ సభ్యులు అన్నబోయిన ప్రేమలత, మట్టేడ మొగిలి, కునూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు డివిజన్ స్థాయిలో మొదటి బహుమతి




**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రాజెక్టు డివిజన్ స్థాయి వేస్ట్ టూ వెల్త్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠవాలలో విజేతలను అభినందించారు.కాటారం సబ్ డివిజన్ స్థాయిలో నిర్వహించిన తెలంగాణ నేషనల్ గ్రీన్ కోర్స్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అక్షిత్ సాయి,దత్త సాయి, అక్షిత్, హర్షిత్, అఖిల్ పాల్గొని ఉత్తమ ప్రతిభతో మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు అంజనేయులు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులు మధు, సరిత, సుధారాణి, ఒలిపాష, రజిత, లీలారాణి, ప్రసూన, సమ్మయ్య, వీరేషం, వసుధ, ప్రియా, దీపికి, పూర్ణిమ విద్యార్థుల ప్రతిభను కొనియాడతూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా యూనియన్ బ్యాంక్ 107వ ఫౌండేషన్ డే వేడుకలు

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** హనుమకొండ నక్కలగుట్ట యూనియన్ బ్యాంకు లో 107 ఫౌండేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. బ్యాంకు స్టాఫ్ తో కలిసి బ్రాంచ్ మేనేజర్ కుందన్ కుమార్ సింగ్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం లోనే 5 టాప్ బ్యాంకు గా నిలిచి 8500 పైగా బ్రాంచ్లో ఉన్నాయన్నారు. ప్రతి ఐదు నుంచి పది కిలోమీటర్ల దూరంలో యూనియన్ బ్యాంక్ ఉంటుందని, పదివేలనుంచి 1000 కోట్ల వరకు లోన్ ఇవ్వడానికి అందుబాటులో ఉంటుందన్నారు. తమ బ్యాంకు లో పెన్షన్ అకౌంట్ , కరెంట్ అకౌంట్, ఇన్సిడెన్స్, మ్యూచువల్ ఫండ్ అన్ని సౌకర్యం లో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కుందన్ కుమార్ సింగ్, బిబిఎం శ్రీ రేఖ, ఉప్పసి రవి, యూనియన్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డి బిసి క్రోష సభకు తరలిరావాలి



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు వైఫల్య మోసాలపై 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ ఆక్రోష సభ ఈనెల 15 తారీఖు నాడు కామారెడ్డి జిల్లా లో నిర్వహించడం జరుగుతుందని ఆ సభను విజయవంతం చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ మైదం రవి పిలుపునిచ్చారు. ఆత్మకూర్ మండల అధ్యక్షులు బాగాజీ రజనీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆక్రోష సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మైదం రవి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి లో ఇచ్చిన హామీలు, 42% బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి వాటిని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. బీసీల 42% రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో పెట్టకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి బీసీ రిజర్వేషన్ల మీద మాట్లాడకపోవడం సిగ్గుచేటు అని అన్నారు .మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల రిజర్వేషన్ల పట్ల నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో బీసీ బడ్జెట్లో ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి, రెండు వేల కోట్లు మాత్రమే కేటాయించారని మండిపడ్డారు. ఇంతవరకు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా మోసం చేసిందన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు, సివిల్ కాంట్రాక్టర్లు , సీఎం ఫేసీలో కూడా బీసీలకు ప్రాధాన్యతను కల్పించడం లేదని ప్రశ్నించారు. బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ మూడు పార్టీలు బీసీల రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం లేకుండా కుట్ర పన్నుతున్నాయని మండిపడ్డారు. జస్టిస్ ఈశ్వరయ్య, విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, డా, విశారదన్ మహారాజ్ ఆధ్వర్యం లో జరుగబోయే కామారెడ్డి ఆక్రోశ సభకు ఆత్మకూర్ మండలం వ్యాప్తంగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు ఎస్కే సలీం పాషా, సయ్యద్ ఆఫిద్,ఎస్‌డి చేరు హలి వహీద్ బాయ్,తదితరులు పాల్గొన్నారు.

# 16న విశ్వబ్రాహ్మణుల కార్తీక వనభోజనాలు



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** ఈ నెల 16న ఓరుగల్లు ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక వనభోజనాల కార్యక్రమానికి సంఘీయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజారావు, అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి కోరారు. విశ్వబ్రాహ్మణ కార్తీక వనభోజనాల విజయవంతానికి గాను వోపా ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఉద్యోగులు, న్యాయవాదులు, వైద్యులు తదితర ప్రముఖులను కలిసి వనభోజనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందించి కుటుంబ సమేతంగా హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ జాతీయులు,మామునూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నర్సింగోజు వెంకటేశ్వర్లును కలిసి ఆహ్వానించారు. 2025 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన 10 మంది విశ్వబ్రాహ్మణ విద్యార్థులను ఎంపిక చేశామని వారికి కార్తీక వనభోజనాల కార్యక్రమంలో నగదు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వివరించారు. వనభోజనాలు వరంగల్ మై మాస్టర్స్ పాఠశాల వెనుక ప్రాంతం దూపకుంట రోడ్డు లోని మామిడితోటలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి చోల్లేటి కృష్ణమాచారి, నాయకులు పెందోట సురేష్ కుమార్, గజ్జెల వీరన్న, సదానందం,( శీరామోజు నాగరాణి, రాజనందాచారి, శ్రీరామోజు నాగసోమేశ్వరాచారి,సిద్దోజు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిగా పట్టా పొందిన దైనంపెల్లి కవిత

**ప్రజాపక్షం/కెయు క్యాంపస్:** పేద కుటుంబంలో పుట్టిఎన్నో ఒడిదుడుకులు ఛేదించుకుంటూ హనుమకొండ లోని ఆదర్శలా కళాశాలలో ఉన్నతమైన న్యాయస్థానంలో అడుగుపెట్టి ఎం.ఎ (ఎం.హెచ్.ఆర్.ఎం)ఎం.ఎ (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ )లో ఎల్ఎల్బి కోర్సులో పట్టా సాధించి మహిళలు అన్ని రంగాల్లో ముందుంటారని నిరూపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాయంపేట గ్రామస్తురాలైన దైనంపెల్లి కవిత,తల్లిదండ్రులైన సారయ్య తల్లి రాజమ్మలకు ఆరుగురు సంతానం కాగా చివరి కూతురైన కవిత,చిన్నతనంలోనే ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని. పేదవారికి సహాయం చేయాలని ఆలోచనతో చిన్ననాటి నుండి న్యాయవాది వృత్తిపై ఆసక్తితో కష్టపడి చదివి తెలంగాణ హైకోర్టు నుండి న్యాయవాది పట్టా సాధించడం పట్ల శాయంపేట మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా న్యాయవాది పట్టా పొందిన కవిత మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో జీవిత భాగస్వామిని కోల్పోయిన మనోధైర్యాన్నికోల్పోకుండానిరుపేద కుటుంబాలకు ఏదైనా చేయాలనే దృఢమైన సంకల్పంతో న్యాయవాది వృత్తిని ఎంచుకొని పట్టా సాధించాన్నారు. రాబోయే కాలంలో నిరుపేదలకు ఉచితంగా న్యాయం చేసే విధంగా తాను పాటుపడతానని తెలిపారు.తనకు అన్ని రకాలుగా అండగా నిలిచిన తల్లిదండ్రులతో పాటు బంధువులు మిత్రులకు కవిత కృతజ్ఞతలు తెలియజేశారు.కవిత తెలంగాణ హైకోర్టు నుండి న్యాయవాది పట్టా పొందడంతో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ (బుజ్జి ) ఆనందాన్ని వ్యక్తం చేశారు. కవిత జీవితంలో ఎన్నో కోల్పోయిన పట్టుదలతో చదివి ఉన్నతమైన న్యాయవాది పట్టా పొందడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు.

## 'కాలాన్ని గెలుస్తూ' సంపుటిపై ఎంఫిల్ పట్టాను సాధించిన ప్రకాశ్

**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** ప్రముఖ కవి, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్ 2014 లో ప్రత్యేక ప్రతిభావంతులలో ఆత్మస్థైర్యాన్ని నింపే క్రమంలో భాగంగా తను సంపాదకత్వం వహించి వెలువరించిన కాలాన్ని గెలుస్తూ కవితా సంపుటి వరంగల్ చెందిన పరిశోధక విద్యార్థి ఎన్. ప్రకాశ్ తెలుగు విశ్వవిద్యాలయం యూనివర్సిటీ, హైదరాబాద్ నుండి ఎం.ఫిల్ సిద్ధాంత గ్రంధాన్ని వెలువరించి పట్టాను పొందాడు. యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ మునిరత్నం నాయుడు పర్యవేక్షణలో కాలాన్ని గెలుస్తూ కవితా సంకలనమానసిక వైజ్ఞానిక పరిశీలన అనే అంశంపై ఈ పరిశోధన పూర్తి చేశాడు. ఈ సందర్భంగా ప్రకాష్ కవి బిల్ల మహేందర్ ను కలిసి సిద్ధాంత గ్రంధాన్ని అందజేసి ఆనందాన్ని పంచుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రకాష్ తన వైకల్యాన్ని జయించి ఉన్నత విద్యనభ్యసించడంతో పాటు నెట్ ఉత్తీర్ణత పొంది, భారతప్రభుత్వం ద్వారా రూపొందించబడిన నేషనల్ ఫెలోషిప్ ఫర్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ పథకం ద్వారా సంపుటి పై పరిశోధన సిద్ధాంత గ్రంథాన్ని వెలువరించడం గొప్ప విషయం అని పేర్కొంటూ అభినందనలు తెలియజేశాడు.

## 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయండి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** బీసీలకు విద్య, ఉద్యగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 13న హన్మకొండ ఏకశిలా పార్క్ ముందు ఒక్క రోజు బీసీల ధర్మ పోరాట దీక్ష వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టునున్నట్లు బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్ష కు బీసీ సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్తులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ మహిళలు, బీసీ యువత, బీసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు.

## పేకాటరాయుళ్ల పట్టుకున్న పోలీసులు

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** గూడప్పాడు గ్రామంలోని వంగర రాజీవ్ ఇంట్లో మూడు ముక్కల ఆట ఆడుతుండగా ఆత్మకూరు పోలీసులు అకస్మిక తనిఖీ చేసి పేకాట రాయుళ్లను పట్టుకున్నారు. వారి నుండి 8160 రూపాయల నగదును, 52 పేకాట ముక్కలను సీజ్ చేసినారు. అరెస్ట్ అయిన వారిలో గూడెపాడు గ్రామానికి చెందిన రాజు, అశోక్, చిరంజీవి, హుస్సేన్‌లను అరెస్టు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్ తెలిపారు...

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అదనపు కలెక్టర్ సంధ్యారాణి

**ప్రజా పక్షం/ వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సందర్శించారు. రైతుల నుండి ధ్యాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. తూకాలు, తేమ శాతం, నిల్వ సదుపాయాలలు కేంద్రం నిర్వహాకులు తప్పని సరి ఉపయోగించాలన్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఓ అధికారి తహాసీల్ధార్ విజయ్ సాగర్, ఏపిఎం రమణా చారీ, సీసీ ఇన్ చార్జీలు అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే పొలం బాట

**ప్రజా పక్షం/రాయపర్తి:** రైతుల సమస్యల పరిష్కారం కోసమే పొలం బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇన్‌ఛార్జి డీఈ ఆనందం అన్నారు. మంగళవారం రాయపర్తిలోని ఎస్ఎస్ 36, 63 కేవీ డీటీఆర్ నందు పొలం బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొలం బాట కార్యక్రమాన్ని వినియోగించుకొని రైతులు తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పొలం బాట కార్యక్రమంలో లూజ్ లైన్లలో బాధపడుతున్న రైతులకు విద్యుత్ స్తంభాలను వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నటరాజ్, ఏఈ తరుణ్, లైన్‌మెన్ వెంకన్న, ప్రవీణ్, రమేశ్, మహేష్, రైతులు బిక్షపతికుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1లక్ష విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల సాయి కుమార్ అనారోగ్యానికి గురై ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అయితే ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం పథకం ద్వారా సహాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రూ.1లక్ష మంజూరు అయ్యింది. కాగా ఎమ్మెల్యే ఆదేశాల మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బాధితులు సాయికుమార్, మొగిలికి రూ.1 లక్ష విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషబోయిన పాపయ్య,మాజీ సర్పంచ్ భాషబోయిన రవి, మాజీ ఉప సర్పంచ్ భూషబోయినశ్రీను, నాయకులు రాజిరెడ్డి, పెద్ది మైపాల్ రెడ్డి, భూషబోయిన కోటి, సల్వాల శ్రీను, రమేష్, భూషబోయిన రాజాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా విప్లవానికి మార్గదర్శకుడు మౌలానా అబుల్ కలామ్..



**ప్రజా పక్షం/ వర్ధన్నపేట :** విద్యా విప్లవానికి మార్గదర్శకుడు మౌలానా అబుల్ కలామ్ అని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మైనార్టీ గురుకుల పాఠశాలలో మౌలానా అబుల్ కాలామ్ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి హాజరై మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సెవలను గుర్తుచేసుకోని ముదుకు పోవాలని సూచించారు. విద్యార్థులు చదుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యయానికి చేరుకోవాలని తెలిపారు. ప్రభుతం గురుకుల పాఠశాలల ద్యారా ఉచిత బోజనం, సకల సౌకర్యలతో కూడిన వసతి గృహలను ఏర్పాటు చేసి నాన్యమైన విద్యాను అందిచం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్బంగా ఉపాద్యాయులు విధ్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు.అటపాటలో,నాటకాలను చూసి అనంద బరితులైనారు. ఈ కార్యక్రమంలో డిప్యూపి ట్రైనింగ్ కలెక్టర్, తహాసీల్థార్ విజయ్ సాగర్, పాఠశాల ప్రిన్సిపాల్ వసుకుల రాజు, ఉత్తమ నర్సింగ్ ఆఫిసర్ శ్రీ విద్యా,సరిత, ఎండీ అక్బర్ పాషా, సుచిత్ర మేరీ, గౌస్ అజామ్, శోభరాణి, నాన్ టిచింగ్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## స్వకృషి ఉద్యమానికి రామారెడ్డి సేవలు మరువలేనివి

### ఘనంగా రామారెడ్డి సంతాప సభ



**ప్రజాపక్షం/ నర్సంపేట:** సహకార వికాస సంస్థ వ్యవస్థాపకులు, స్వకృషి సహకార ఉద్యమం ప్రథమ కార్యకర్త మామిడి రామారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా ఆయన సంతాప సభ నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ రిసార్ట్ లో మంగళవారం జరిగింది. సిడీఎఫ్ ఆధ్వర్యంలో నర్సంపేట క్లస్టర్ పరిధిలోని దుగ్గొండి, నర్సంపేట, మందపల్లి, ముగ్దుంపురం, ఊకల్ మహిళా, పురుషుల పొదుపు సమితీల పరిధిలోని సంఘాల ప్రతినిధులతో కలిసి సంతాప సభ ఏర్పాటు చేశారు. ముందుగా రామారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వకృషి సహకార ఉద్యమంలో రామారెడ్డి చేసిన సేవలు, సహకార వికాస సంస్థ ఏర్పాటు చేసి సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన మహిళా, పురుషుల పొదుపు సంఘాల ప్రజలకు అందుతున్న సమాచారం ఫలాల పట్ల పలు సంఘాల ప్రతినిధులు గుర్తుకు చేశారు. సహకార వికాస సంస్థ అధ్యక్షురాలు కాసర్ల జయప్రద మాట్లాడుతూ మామిడి రామారెడ్డి హైదారాబాద్‌లో జన్మించిన ఆయన గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు, ప్రజలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో నిస్వార్థంగా సిడిఎఫ్‌ను వరంగల్ జిల్లా కేంద్రంలో ఆనాడు ఏర్పాటు చేయగా నేడు ఆఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్థానం లాంటి హోదా వచ్చిన నేపథ్యంలో స్వకృషి సహకార ఉద్యమాన్ని మారుమూల గ్రామాల్లోని తీసుకచ్చారని ఆమె తెలియజేశారు. రామారెడ్డి ఆశయ సాధనే ధ్యేయంగా సంఘాల ప్రతినిధులు,ఉద్యోగులు పాటుపడాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సంతాప సభలో సిడిఎఫ్ మేనేజర్ లక్ష్మ ణ్, కోశాధికారి రేవతి, వికాస, సహా వికాస అధికారులు రవీందర్, భాస్కర్, స్రవంతి, కవిత, సమితిల అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్, కుమారస్వామి, రాజు, రత్నాకర్ రెడ్డి, శ్రీదేవి లక్ష్మి , లక్ష్మి , యాదమ్మ, లావణ్య, సవిత, ధాన్య విత్తన సంఘం అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, నామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోల్య నాయక్ తండా గ్రామ లంబాడీ జేఏసి నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసి కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసి కమిటీ అధ్యక్షులుగా గుగులోతు కిషన్ నాయక్, లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్, బాధవత్ బాలకిషన్, జాటోత్ సదర్‌లాల్ నాయక్ ఆధ్వర్యంలో గోల్య నాయక్ తండా గ్రామంలోని లంబాడి జేఏసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ధారావత్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్య రాజు నాయక్, కోకన్వీనర్‌గా భూక్య సురేందర్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తండా గౌరవ అధ్యక్షులు దారావత్ వెంకన్న నాయక్, భూక్య సురేందర్ నాయక్, ధరావత్ రాజేష్ నాయక్, ధరావత్ ప్రశాంత్ నాయక్, బానోత్ ప్రేమ్‌చంద్ నాయక్, బానోత్ నాగరాజు, బానోత్ బద్రు, వీరన్న నాయక్, ధరావత్ రవి, జస్వంత్ నాయక్, ఆకాష్ నాయక్, శ్రీనాథ్ నాయక్, ధరావత్ నగేష్ నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

## 12,13 తేదీల్లో జైపూర్లో యంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో ఐక్యత సమావేశాలు

**ప్రజాపక్షం/నర్సంపేట:** ఈనెల 12, 13 తేదీల్లో జైపూర్లో యంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో ఐక్యత సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, నాయకులు హాజరై విజయవంతంచేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశంలో పోలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం గోనె కుమారస్వామి అధ్యక్షతన ఓంకార్ భవన్ నర్సంపేటలో మంగళవారం నిర్వహించారు. తొలుత సమావేశం నిన్న గుండె పోటుతో మరణించిన కవి రచయిత కళాకారుడు అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల, డిల్లీ ఎర్ర కోట వద్ద జరిగిన కుట్ర పూరిత కారు పేల్చి వేతలో మరణించిన 9 మంది పౌరులకు తుపానులో, బస్సు ప్రమాదంలో ఇతర వైపరీత్యాల లో మరణించిన వారందరికీ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాలలో ఉన్న ఎంసిపిఐ(యు) పార్టీ నాయకత్వం లో 2018 లో కొన్ని నిర్మాణ భిన్నాభిప్రాయాలు ఉండి ఎడబాటు గా ఉన్న కామ్రేడ్స్ అందరితో గత మే నెల నుంచి చర్చలు జరిపి సెప్టెంబర్, అక్టోబర్ నెలలో తెలంగాణ నుంచి ప్రారంభం అన్ని రాష్ట్రాల్లో సంయుక్త సమావేశం లు లలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో యూనిట్ పోలిట్‌బ్యూరో సమావేశం జరుగుతున్నది ఈసమావేశంలో యూనిటి నిర్ణయం జరుగుతుంది అని అన్నారు ఈ ఐక్యత దేశం లో పార్టీ ఇప్పటికే ఇతర కమ్యూనిస్టు పార్టీ లతో జరుపుతున్న ఐక్యతకు మరింత ఊతం ఇస్తుందని తద్వారా యంసిపిఐ(యు) దేశంలో బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం చేస్తున్న కృషి విజయవంతం అవుతుందన్నారు. ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, పెద్దారపు రమేష్, వస్కుల మట్టయ్య, వరి కుప్పల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి



**ప్రజాపక్షం/ములుగు:** ములుగుజిల్లా ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకరను మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానం చేశారు. వ్యవసాయ యాంత్రీకరణకు సహకారం అందించాలని కోరారు. రైతులకు శిక్షణ కార్యక్రమాలు, అవగాహన తరగతుల నిర్వహణ కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా నగర మహిళా ఉపాధ్యక్షురాలు పెళ్ళిరోజు వేడుకలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** కాంగ్రెస్ పార్టీ నగర మహిళా ఉపాధ్యక్షురాలు కానుగంటి పద్మావతి సహదేవరావు దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా దంపతులను 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెరకొండ కరుణాకర్ నగర మహిళా ఉపాధ్యక్షురాలు భవాని శంకర ధర్మకర్త చిట్ల హేమలత, నగర మహిళా ఉపాధ్యక్షురాలు భక్తి స్వరూప, నగర మహిళా సభ్యురాలు అడుప లలిత, బక్కి కల్పన, కందకట్ల మమత, బజ్జూరి నిర్మల, చిట్ల సంధ్యారాణి, డివిజన్ నాయకులు నిర్మల, చిట్ల సంధ్యారాణి, డివిజన్ నాయకులు పాల రంజిత్ కుమార్, కలకోట్ల రమేష్, తదితరులు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట్ ఏఎంసి చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. ఖానాపురం మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఖానాపురం సబ్ మార్కెట్ బుధరావుపేట మంగళవారిపేట, ధర్మరావుపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి గింజ వరకు ప్రభుత్వ కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, సిఈఓ ఆంజనేయులు, వేములపల్లి వెంకట ప్రసాద్, ముస్తఫా, మండవ ప్రసాద్ రావు, వేణుగోపాల్‌రావు, పల్నాటి శ్రీను, లింగిడి వెంకటేశ్వర్లు, చెడిపాక ఉపేందర్ లాల్, పుల్యా నాయక్, రాజు, రైతులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రజా పక్షం/నెక్కొండ:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని ఎంపీడీఓ యసం లావణ్య అన్నారు. మంగళవారం నెక్కొండలోని పీహెచ్‌సీని ఎంపీడీఓ సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపర్చడమే లక్ష్యంగా సూచనలు చేశారు. రోగులకు మర్యాదపూర్వక సేవలు అందించడంతో పాటు పీహెచ్‌సీ పరిశుభ్రతను కాపాడాలన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రతీ ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

## వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు కంటి వైద్య శిబిరం

**ప్రజా పక్షం/నెక్కొండ:** వృద్ధుల ఆరోగ్య పట్ల అవగాహన కల్పించేందుకు నెక్కొండలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం కంటి వైద్య శిబిరం శరత్ కంటి ఆసుపత్రి, సాయి వైశాలి న్యూట్రిషన్ సంస్థ సంయుక్తంగా నిర్వహించారు. ఇందులో 28 మంది విశ్రాంత ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా 12 మందికి శస్త్ర చికిత్స అవసరమని వైద్యు తెలిపారు. ఈ శిబిరంలో శరత్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్లు నవీన్, హరినాయక్, సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యుడు గటిక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు కపాస్ కిసాన్ తప్పనిసరి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని కొనుగోలు కేంద్రం లో అమ్ముకోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్ అన్నారు. మంగళవారం మహమ్మదాపూర్ లో రైతులతో మాట్లాడుతూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించిన కపాస్ కిసాన్ యాప్ అనేది పత్తి రైతులు తమ పంటను విక్రయించడానికి, స్లాట్ బుక్ చేసుకోవడానికి ఉపయోగపడే ఒక యాప్. దీనిని ప్లేస్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని, ఏ మార్కెట్‌లో అమ్మాలనుకుంటున్నారో ఎంచుకుని స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ సాగు 4 ఏళ్ల తరు వాత పంట చేతికి వస్తుంది. అప్పటి వరకు ఒక్క ఎకరాకు నాలుగేళ్ల వరకు రూ.52 వేల సబ్సిడీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తాయి. ఇందులో కేం ద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం సబ్సిడీని అం దిస్తోంది. ఎకరంలో 57 మొక్కలు నాటాలి. ఒక్కో మొక్క ధర రూ.213 కాగా రూ.12,141 రూపాయలు అవుతుంది. ఇందులో రైతు వాటాగా ఒక్కో మొక్కకు రూ.20 చొప్పున 1,140 మాత్రమే చెల్లించాలి. మిగతా రూ. 11,001 సబ్సిడీని ప్రభు త్వాలు అందిస్తున్నాయి. డ్రిప్ కోసం ఎకరాకు రూ.20 వేల సబ్సిడీ, ఏడాదికి ఎకరాకు రూ. 4,200 చొప్పున నాలుగేళ్లకు మొక్కల సంరక్షణకు ఇస్తుంది. కావున రైతులు లాభదాయకమైన ఆయిల్ పంట సాగుకు మొగ్గు చూపాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో అమృత్ వ్యవసాయ విస్తరణ అధికారి గ్రామ రైతు లు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలామ్ జయంతి

### జిల్లా అదనపు కలెక్టర్ మాదురి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** భారత రత్న మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ మాదురి హాజరై మౌలానా అజాద్ చిత్రపటానికి పూల మాల వేసి ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాదురి మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి ,స్వాతంత్ర్య సమర యోదుడు మహా విద్యావేత్త మౌలానా అబుల్ కలాం అజార్ జయంతిని దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడ జరుగుతుందన్నారు. మౌలానా అబుల్ కలామ్ అజాద్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మాత్రమే కాకుండా విద్యారంగ అభివృద్ధికి కూడా విశేష సేవలు అందించరనిపేర్కొన్నారు. ఆయన దూర దృష్టి ఫలితంగానే భారత దేశంలో విద్యావిస్తరణకు పునాదులు వేశారని ,దేశ యువత ఆయన ఆలోచనలను స్పూర్తిగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అదికారిణి విశాలాక్షి, డిఆర్ఓ పద్మజ రాణి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌లు కలెక్టర్ సిబ్బంది సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/ కొండాపూర్ :** మండల కేంద్రమైన కొండాపూర్ గొల్లపల్లి పిఎస్ఎస్ లలో నేడు వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆత్మ కమిటీ చైర్మన్ వైప్రభు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమె చేతుల మీదుగా కొండాపూర్ లో ఉదయం 10.30 లకు గొల్లపల్లిలో 11.30లకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు రైతులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో వ్యాపారి మృతి



**ప్రజాపక్షం/రామాయంపేట:** విద్యుత్ షాక్‌తో వ్యాపారి మృతి చెందిన సంఘటన మంగళవారం రామాయంపేట పట్టణంలో చోటుచేసుకుంది. నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్నగారి లాలాగౌడ్ (53) రామాయంపేటలో హోటల్ వ్యాపారం చేస్తున్నాడు. బండారి వినయ్‌తో కలిసి మృతుడు హోటల్ పరిసరాలు శుభ్రం చేస్తున్న క్రమంలో ఇనుప షీట్‌కు విద్యుత్ సరఫరా కావడంతో ప్రమాదం సంబవించింది. అపస్మారక స్థితిలో ఉన్న లాలా గౌడ్‌ను స్థానికులు, కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు లాలాగౌడ్ మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. మృతుని కుమారుడు నిఖిల్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ బాల్‌రాజ్ తెలిపారు.

### రామాయంపేట, నస్కల్ గ్రామాల్లో నెలకొన్న విషాదం

విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన లాలాగౌడ్ స్వగ్రామం నస్కల్‌తో పాటు రామాయంపేటలో విషాదం నెలకొంది. లాలాగౌడ్ సుమారు 20 సంవత్సరాలుగా రామాయంపేటలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు ఇటీవల హోటల్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. రామాయంపేట పట్టణంలో నిర్మించిన హనుమాన్ దేవాలయ నిర్మాణంతో పాటు యువతను హనుమాన్ మాల ధరించి భక్తి మార్గంలో నడిపించేందుకు ఆయన చేసిన కృషి ఎంతో ఉందని చెప్పవచ్చు. చివరకు హనుమాన్ మాలలోనే ఆయన మృతి చెందడం బాదాకరం. అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి మృతి చెందడంతో ఆయా గ్రామాల్లో విషాదచాయలు అలుముకున్నాయి.

## భక్తుల ప్రతిబంధకాలను తొలగించే శ్రీబగలాముఖి శక్తిపీఠం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** తనను నమ్మిన భక్తుల ప్రతిబంధకాలను తొలగించే శ్రీబగలాముఖి అమ్మవారు అని అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ అన్నారు. శివ్వంపేట శ్రీబగలాముఖి శక్తిపీఠంలో అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం భక్తులు విశేష పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి శక్తిపీఠం ప్రధాన అర్చకులు కమలేశ్ పండిత్ చే బగలాముఖి అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి అమ్మవారికి విశేష పూజలతో పాటు రుద్రయామల బగలా అష్టోత్తర నామార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ప్రీతిపాత్రమైన పసుపుతో అర్చన నిర్వహించడమే కాకుండా అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి హాజరైన భక్తులకు ప్రధాన అర్చకులు కమలేశ్ పండిత్ అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నగొట్టిముక్ల పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ దంపతులు, రాముని మహేశ్‌గుప్తా, బొడ్డు నర్సింలు, వడ్ల బ్రహ్మచారి, రాజిపేట కిషన్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా మద్యం సేవించటంపై గాయత్రి దాబా సీజ్

### సిద్దిపేట ఎసిపి రవీందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ఏలాంటి అనుమతి లేకుండ మద్యం సేవించేందుకు అనుమతించిన గాయత్రి దాబాను సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కరీంనగర్ రోడ్డులో ఉన్న గాయత్రి దాబాలో మంగళవారం మధ్యాహ్నం ఏలాంటి అనుమతి లేకుండ సిట్టింగ్ నిర్వహిస్తున్న దాబా యజమాని అల్లటి శ్రీనివాస్, సిబ్బంది బికాస్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే మద్యం సేవిస్తూన్న మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికి చెందిన పూస కుమార్, నబిలా రామచంద్రచారిలపై కేసు నమోదు చేశారు. మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్ సమక్షంలో దాబాను సీజ్ చేశారు. ఈసందర్భంగా ఏసిపి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఏవరైన దాడులకు పాల్పడటం, చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడటం వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ ఆసిఫ్, ఎస్ఐ వెంకట్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్‌కుమార్ పాల్గొన్నారు.



## రెండు దేవాలయాలలో చోరీ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల పరిధిలోని దౌలాపూర్‌లోని రెండు ఆలయాలలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలోని పెద్దమ్మ, దుర్గమ్మ ఆలయాల తాళాలు పగుల గొట్టి ముక్కుపుడక, పుస్తెలు, హుండీని ఎత్తుకెల్లినట్లు తెలిపారు. దుండగులు ఇద్దరు బైక్‌పై వచ్చి దొంగతనం చేసినట్లుగా సీసీటీవీల పుటేజీల ద్వారా గుర్తించినట్లు తెలిపారు. అలాగే క్లూస్ టీం సంఘటన స్థలాన్ని పరిశీలించి వేలి ముద్రలు సేకరించగా, గ్రామస్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఒకరికి జరిమానా, ఇద్దరికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మధ్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి జరిమాన, ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. జగదేవ్‌పూర్ మండలంలో మధ్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒకరికి గజ్వేల్ మెజిస్ట్రేట్ స్వాతి రూ. 10వేలు జరిమాన విధించగా, ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష విధించారు.

## అన్నబోయిన సుందరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపిపి



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ మండల జనగాం మాజీ సర్పంచు, మాజీ ఎంపిటీసీ , ప్రస్తుతం వ్యవసాయ శాఖలో విధులు నిర్వహిస్తున్న అన్నబోయిన సుందరయ్య సోమవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం హుస్నాబాద్ మాజీ ఎం పి పి అకుల వెంకన్న పరామర్శించి ప్రగాఢ సంతాపం వెలబుచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సుందరయ్య జనగాం ప్రజలకు ఎంపిటీసీగా, సర్పంచుగా ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలందిని యువ నాయకునిగా వ్యావసాయ శాఖలో మంచి అధికారిగా రైతులకు సేలవదింన సుందరయ్య ఈ ప్రాంత ప్రజలు మరులేరని అన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ కౌన్సిలరు వాలనవీన్‌రావు, బొల్లి శ్రీనివాస్ తదతరులు పాల్గోన్నారు.

## మోడల్ స్కూల్‌లో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/కొండపాకః** కొండపాకలోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో పనిచేయడం కోసం ఖాళీగా ఉన్న రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని మండల ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ నెల 12 నుండి 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అసిస్టెంట్ కుక్ పోస్టుకు అర్హత ఏడో తరగతి పాసై ఉండాలి అభ్యర్థులు 18 నుండి 45 సంవత్సరాల లోపు ఉండాలని, ఆసక్తి అర్హత గల వారు మోడల్ స్కూల్ లోని బాలికల హాస్టల్ స్పెషల్ ఆఫీసర్‌కు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.దరఖాస్తు చేసుకునే వారు కొండపాక మండలానికి చెందిన వారై ఉండాలి.ఏడవ తరగతి సర్టిఫికెట్‌తో పాటు, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్ జత చేయగలరు, మండల లెవెల్ కమిటీ సమావేశంలో అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు.

## అందె శ్రీ మృతి పట్ల ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సంతాపం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** అందె ఎల్లయ్య (అందె శ్రీ) మృతి పట్ల ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సంతాపం వ్యక్తం చేసారు. తెలంగాణ పోరాటానికి జయజయహే తెలంగాణ పాట ద్వారా జనాన్ని చైతన్యం చేస్తూ ఉద్యమానికి ఊపిరి లూదిన మహానీయుడు మరెన్నో గేయాలు ,మరెన్నో బతుకు పోరాటాల రచయిత మనల్ని వదిలి వెళ్లడం కవులు, కళాకారులకే కాదు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరని లోటు గా బావిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ డాక్టర్ అందె శ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి

-పుల్కలో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య







**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** మంగళవారం కలెక్టర్ పి.ప్రావీణ్య మండల కేంద్రమైన పుల్కల్ లో సహాకర సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాని పరిశీలించారు. ఈ సందర్బంగా కొనుగోలు కేంద్రంకు వచ్చిన దాన్యం వివరాలు ఇప్పటి వరకు తూకం వేసే మిల్లులకు పంపిణ ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలోని హార్వెస్టర్ యాజమానులతో సమావేశం నిర్వహించి ఆర్పీం ఎక్కువగా ఉంచి హార్వేస్టర్లు నడిపేలా అవగాహన కల్పించాలని తహసీల్దాకు సూచించారు. ఆర్పిఎం ఎక్కువగా ఉంచితే దాన్యం లో తాలు రాదని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై హార్వేస్టర్ యజమానులకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం గ్రామ శివారులోని కొదండ రామా ఇంస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. రైతులకు నూతన పత్తి కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు మార్కెటింగ్ శాఖ అదికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు కిసాన్ ,కంపాస్ యాప్ స్లాట్ బుక్ చేసుకొని అందులో సూచించిన విదంగా నిర్ణీత సమాయానికి సీపీఎం కొనుగోలు కేంద్రానికి పత్తి ని తీసుకురావాలని సూచించారు.

### పదవ తరగతిలో శత శాతం ఫలితాలు సాధించాలి..

పుల్కల్ మండల పర్యటనలో భాగంగా సింగూరు లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను (బాలుర) ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలంటే ఉండే భయాన్ని తొలగించాలని కలెక్టర్ ఉపాద్యాయులకు సూచించారు. ఈ సందర్బంగా కలెక్టర్ పాఠశాలలోని స్టోర్ రూమును, డైనింగ్ హాల్‌ను , కిచెన్ షెడ్‌ను పరిశీలించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బియ్యం సంచుల కింద బియ్యం తడవకుండా చెక్కలు వేపి వాటిపై బియ్యం సంచులు నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని విద్యార్థుల కోసం వచ్చిన స్కూల్ యూనిఫామ్ క్లాత్‌ను వెంటనే పంపి యూనిఫామ్స్ కుటించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలల్లో తాగు నీటి వసతి వివరాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి అయినట్లు హామి ఇచ్చారు.



### ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వేగవంతం చేయాలి

పుల్కల్ మండలం గోంగ్లూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిర ఇండ్లు కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం స్థాయని బట్టి వెంట వెంటనే బిల్లులు మంజురయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలానికి మంజూరైన ఇండ్లు ఇప్పటి వరకు నిర్మాణం లో ఏ ధశల్లో ఉన్నాయో అధికారులను అడిగితెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఆర్‌డిఓ పాండు , సంబందిత శాఖల అదికారులు ,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తహసీల్దార్ అశోక్



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** మండల పరిధిలోని మన్సాన్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను రేషన్ దుకాణాన్ని కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో రికార్డులను పరిశీలించి పాఠశాలలో నెల కొన్న సమస్యలను ఉపాద్యాయులను అడిగి తెలుసుకున్నారు. మద్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి బియ్యం స్టాకు వివరాలను డీలర్‌ను గోపాల్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక నూతన బ్యాగులలో లబ్దిదారులకు బియ్యాన్ని పంఫిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్ తో పాటు ఆర్ఐ రాజు సోసైటీ డైరెక్టర్ మొగులయ్య, నాయకులు ,యాదయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జఫర్‌గడ్ మండలంలో ఫారెస్ట్ కార్యాలయాన్ని ప్రారంభించాలి

బిజెపి మండల అధ్యక్షుడు కొరుకొప్పుల నాగేష్‌గౌడ్



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలో కొన్ని నెలలుగా మూగ జీవాలపైన క్రూర జంతువుల దాడులు చేస్తున్నా సరైన చర్యలు లేవని ఇప్పటికే పదుల సంఖ్యలో జంతువుల ప్రాణాలు పోయినా చర్యలు శూన్యమని, మండలంలో ఫారెస్ట్ కార్యాలయాన్ని ప్రారంభించాలని బీజేపి మండల అధ్యక్షులు కొరుకొప్పుల నాగేష్‌గౌడ్ అన్నారు. ఫారెస్ట్ కార్యాలయాన్ని మండల కేంద్రంలో ఏర్పాటుచేసి అధికారులను అందుబాటులో ఉంచాలన్నారు. జఫర్‌గడ్ పరిసర ప్రాంతాలలో ఎలుగుబంట్లు హైనాల సంచార ఎక్కువగా ఉండి పొలాల దగ్గర ఉంట్ను పశుసంపద పైన దాడులు చేస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్నాయన్నారు. కోతులు పంటలను నాశనం చేస్తున్నాయని, భయ్యన గుట్ట పరిసర ప్రాంతాలలో కోతుల కోసం ఒక పార్కు ఏర్పాటుచేసి పంట పొలాలను నాశనం చేయకుండా వాటి రక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు.

# క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి:కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మంగళవారం స్టేషన్‌ఘనపూర్, కరుణాపురం బాలుర పాఠశాలలో నిర్వహించిన గేమ్స్ �ండ్ స్పోర్ట్స్ మీట్ 2025 ఆరంభ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని ఆటలు, క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించి వారి లక్ష్యాలను చేరవడంలో వారి మానసిక స్థితిని మెరుగుపరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల మహాత్మ జ్యోతిబాపూలే ప్రాంతీయ సమన్వయ కర్త రాజ్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, ప్రిన్సిపల్, పీటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న ఆరోగ్య శిబిరం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఐడీఓసీలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది జిల్లాలోని మీడియా ప్రతినిధుల కోసం ఈనెల 13న ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని డీఎంహెచ్‌వో మల్లిఖార్జున రావు తెలిపారు. ఈ శిబిరాన్ని హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ 1 మెడీ హబ్ సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు హాజరై వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు.

# విద్యే సమాజ అభివృద్ధికి మూలం

-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జీ బి. సౌజన్య



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** మహాత్మా జ్యోతిబా బాలుర పాఠశాల సంగారెడ్డిలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన శిబిరం ప్రదాన జిల్లా , సెషన్స్ జడ్జీ కమ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ జి భావాని చంద్ర ఆదేశాల మేరకు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య ప్రదాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భాతర తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలామ్ అజాద్ సేవలను స్మరించి విద్య ప్రతి వ్యక్తికి మౌలిక హక్కు మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి మార్గదర్శక శక్తి అని వివరించారు. ఆమె విద్యార్థులకు న్యాయ అవగాహన పిల్లల హక్కులు ,ఉచిత న్యాయ సహాయం మహిళా రక్షణ చట్టాలు ,సైబర్ నేరాలపై జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ ధన్‌రాజ్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యాన్ని న్యాయ స్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని తెలిపారు.పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎబిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం

జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం వినితి పత్రం అందజేశారు. అనంతరం ఏబిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్ మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న సుమారు 250 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థులు వివిధ మండలలలోని వివిధ గ్రామాల నుండి వచ్చి చదువుకుంటున్నారని వార్షిక పరీక్షలు దగ్గరలో ఉన్నందున వారికి తాసిల్దార్ ప్రత్యేక చొరవ చూపి దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని సవినయంగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రామ్, చరణ్, జస్వంత్, పాల్గొన్నారు.

# చెరుకు రైతుకు మద్దతు ధర అందేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




**ప్రజాపక్షం/ సంగారెడ్డి** : చెరుకు రైతుకు గిట్టుబాటు అందేలా చూడాలని చక్కర కర్మాగారాల యజమన్యాలు మద్దతు ధర నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లో చక్కర కర్మాగారాల ప్రతినిదులు ,రైతు సంఘాల ప్రతినిధులు షుగర్ క్రేన్ ఇన్స్పెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ మాధురి సీడిసి చైర్మేన్ రామ్ రెడ్డి, తదితరులతో కలిసి ప్రస్తుత సీజన్లో చెరుకు క్రసీంగ్ మద్దతు ధర నిర్ణయించడంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ రైతులు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు నష్టపోకుండా కంపెనీ నష్టపోకుండా రైతుకు గిటుబాటు అయేలా మద్దతు ధర చెల్లించాలని రెండు రోజుల్లో మద్దతు ధరలతో పాటు రవాణా చార్జీల నిర్ణయం కూడా కంపెనీలు ప్రకటించాలని ఈ సందర్బంగా కంపెనీల ప్రతినిధులకు సూచించారు. చక్కర ప్యాక్టరీల యాజమాన్యాలు ప్యాక్టరీల యజమాన్యాలు తమ జోన్ పరిధి నాన్ జోన్ పరిధి రైతుల పట్ల వ్యత్యాసం చూపకుండా అధిక ధరను ప్రకటించాలన్నారు. చెరుకు యంత్రాల ద్వారా చెరుకు హార్వేస్టింగ్ చేసి రైతులకు తరువు శాతాన్ని నిబందనల మేరకు తీసుకోవాలన్నారు. రైతుకు మద్య వ్యత్యాసాన్ని చూపడం సరికాదన్నారు. వ్యవసాయ అధికారుల సహాయంతో సహాయ చెరుకు కమీషనర్ పర్యవేక్షించి ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా రైతులందరికి మద్దతు ధర అందేలా చూడాలని సూచించారు. జహిరాబాద్ మొగుడంపల్లి మండలాలకు చెందిన రైతులకు కూడా అందాల్సిన రైతులకు వెంటనే ఇవ్వాలని ప్యాక్టరీల యజమాన్యాలను ఆదేశించారు. ప్యాక్టరీలకు వచ్చిన చెరుకు 6 నుంచి 12 గంటల లోపు క్రషింగ్ జరిగేలా చూడాలని గణపతి ప్యాక్టరీ జోన్కు సంబందించిన రైతులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబందిత రైతుల చెరుకు క్రషింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చెరుకు రైతులకు సలహాలు సహకారాలు అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉండేలా ఒక ఫోన్ మొబైల్ నెంబర్ను అందుబాటులో ఉంచాలని కంపెనీల యాజమాన్యాలను ఆదేశించారు. అవసరమైతే వ్యవసాయ అధికారుల సహాయం తీసుకొని హార్వేస్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి ఒక రోజు ఒక గ్రామంలో హార్వేస్టింగ్ జరిగితే ఆ గ్రామానికి సంబందించిన చెరుకు మొత్తం 6 నుంచి 12 గంటల లోపు క్రషింగ్ జరిగేలా పక్కా ప్రణాళికను రూపొందించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. చక్కెర ప్యాక్టరీల యజమాన్యాలు రెండు రోజుల్లో వారి యొక్క నిర్ణయాన్ని సహితుకంగా రైతులకు లాభదాయకంగ ఉండేలా ప్రకటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఫ్యాక్టరీల ప్రతినిధులు కృష్ణ మోహన్, యుగందర్, వెంగల్రెడ్డి,రవీందర్రెడ్డి, గోపి చక్కర శాఖకు సంబందించి శ్రీనివాస్రెడ్డి, నారాయణ, శివప్రసాద్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ ఏర్పాటు విరమించుకోవాలి

## టిఆర్పి జిల్లా అధ్యక్షులు రవి పటేల్

## ఎక్సైజ్ ఎస్సైకి వినతి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 18 వ వార్డు లో కొత్తగా వైన్ షాప్ ఏర్పాటు చేయడాన్ని విరమించుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ టి ఆర్ పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ వద్దకు కాలనీవాసులు రవి పటేల్ కు వివరించగా ఎక్సైజ్ ఎస్సై కి కాలనీవాసులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 వ వార్డులో గల్లీ పక్కన కొత్తగా వచ్చిన వైన్ షాపు పెట్టడం కోసం ఏర్పాటు చేసుకుంటున్నారని, దానిని వెంటనే విరమించుకోవాలని కోరారు. ఎందుకంటే మాకు ఉన్నది 10 ఫీట్ల గల్లి మేము బయటికి వెళ్లాలన్నా కనీసం కిరాణం షాప్ కు వెళ్లాలి అన్న ఇబ్బందిగా ఉంటుందని గతంలో కూడా మేమందరము ధర్నా చేస్తే ఇక్కడున్నటువంటి వైన్ షాపు ఇతర చోటికి మార్చుకున్నారని, మళ్లీ ఇప్పుడు కొత్తగా ప్రారంభించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, అది నా దృష్టికి వచ్చిందని కనుక వెంటనే నిలిపివేయాలని కోరారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది కలుగుతుందంటే టిఆర్పి పార్టీ ప్రజల పక్షాన ముందు పోరాటాలు చేస్తుందని అన్నారు. మహిళలంతా మాకు ఆ వైన్ షాప్ నడిస్తే మద్యం మత్తులో రోడ్డుపైన విచక్షణ రహితంగా మూత్రం పోస్తు న్నారని ఆడవారు కనుక మా తరఫున నిలబడాలని, రవి పటేల్ ని కోరడం జరిగిందని వారితో కలిసి ఎక్సైజ్ ఎస్ ఐకి వినతిపత్రం అందజేసి ఈ సమస్య పరిష్కరించాలని రవి పటేల్ ఎస్సై కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాలనీవాసులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా పని చేయాలి

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన

## డిఎస్పి సంపత్ రావు

## సిబ్బందికి మార్గ నిర్దేశం,పలు సూచనలు

## ప్రజల పట్ల పోలీసులు క్రమశిక్షణతో ఉండాలి

**ప్రజాపక్షం/చిట్యాల:** విధి నిర్వహణలో భాగంగా పోలీసులు ప్రతిక్షణం అప్రమత్తంగా పనిచేయాలని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. మంగళవారం చిట్యాల పోలీస్ స్టేషన్ను భూపాలపల్లి డిఎస్పి సందర్శించి 2025 వార్షిక తనిఖీలలో భాగంగా కేసు రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు, స్టేషన్ నిర్వహణ, కిడ్స్ తనిఖీలు, సిబ్బంది పనితీరును పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. డిఎస్పి సంపత్ రావు మాట్లాడుతూ కేసులు పోలీస్ స్టేషన్లో పెండింగ్లో లేకుండా చూసుకోవాలని, ప్రస్తుతం జరుగుతున్న కొత్త రకమైన నేరాలు ముఖ్యంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని దర్యాప్తు పద్ధతులను తెలుసుకోవాలన్నారు. పోలీసులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వినయంగా మెదులుకోవాలని ప్రతి ఫిర్యాదారుడి పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే విధంగా నిష్పక్షపాతంగా విదులు నిర్వహించాలని పోలీసులకు తెలిపారు. నిర్వహణలో ఎల్లప్పుడూ క్రమశిక్షణ అంకితభావం పాటించాలని సమర్థవంతంగా పనిచేయాలని, అవసరమైనప్పుడు మా సహకారం చిట్యాల పోలీసులకు మద్దతుగా వుంటుందని డిఎస్పి సంపత్ రావు తెలిపారు. తనిఖీలలో స్థానిక సిఐ దగ్గు మల్లేష్ యాదవ్, ఎస్సై గన్నమనేని శ్రావణ్ కుమార్, ఎస్సై 2 హేమలత,ఎస్ఐ ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుల్స్ సురేందర్, చంద్రమౌళి, గిరి, కానిస్టేబుల్స్ సందీప్, అస్లాం జానీ, లాల్ సింగ్, నాగరాజు, సందీప్, రంజిత్, క్రాంతి, శ్రీనివాస్, నాగమణి, శ్రావణి, మమతలు, లలిత సిబ్బంది పాల్గొన్నారు.



# తొర్రూరులో వాహనాల తనిఖీలు



**ప్రజాపక్షం, తొర్రూరు :** దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు సంఘటనతో రాష్ట్రవ్యాప్తంగా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. ఆ దిశగా పట్టణ కేంద్రంలో మంగళవారం పోలీసు విభాగం అప్రమత్తమైంది. పట్టణ కేంద్రంలోని పాలకేంద్రం సమీపంలో తొర్రూరు, పెద్దవంగర పోలీసులు సంయుక్త బృందాలుగా ఏర్పడి వాహనాలను తనిఖీలు చేపట్టారు. పేలుడు ఘటన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యగా ఈ తనిఖీలను చేపట్టినట్లు తొర్రూరు ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్, పెద్దవంగర ఎస్ఐ చిలువేరు ప్రమోద్కుమార్ గౌడ్లు తెలిపారు. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై వెళ్తున్న కార్లు, టాటా ఏసీలు, ద్విచక్ర వాహనాలను ఆపి పోలీసులు సమగ్రంగా తనిఖీ చేశారు. డ్రైవర్ల వివరాలు, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, బ్యాగులు, వాహనాల నెంబర్ ప్లేట్లను పరిశీలించి అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రజలు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండలంలోని అబ్దుల్ నాగారం రైతు వేధికలో మంగళవారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవశాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే రోజులలో ఆయిల్ ఫామ్ సాగుకు మంచి ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఆయిల్ ఫామ్లో అంతర్గత పంటలు కూడా వేసుకుని లాభాలను పొందొచ్చన్నారు. డిస్ట్రిక్ట్ ఆయిల్ ఫెడ్ ఇంచార్జి శంకర్, మండల వ్యవసాయాధికారి మనోహిత్, రైతు అర్జుల సంపత్రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి సందీప్, పీఏసీఎస్ సీఈవో వెంకన్న, ఏఈవో ప్రవళిక, ఫీల్డ్ ఆఫీసర్ దివ్య, శ్రావణ్, మహర్షి, రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదశాత్తు తాటిచెట్టుపై నుండి జారిపడిన గీత కార్మికుడు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని నాగిరెడ్డి గ్రామానికి చెందిన కోటిగంటి ఎల్లయ్య (75) ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఎల్లయ్య కింద పడడంతో ఎడమకాలు మోకాలు విరిగింది, తలకు బలమైన గాయలయ్యాయి. తీవ్రంగా గాయాలపాలవడంతో వెంటనే జనగామ ఏరియా ఆసుపత్రికి 108 ఆంబులెన్స్ తరలించడం జరిగింది.

# అందెశ్రీ అంత్యక్రియలో బచ్చన్నపేట మిత్రులు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రముఖ రచయిత, కవి, సాహితీ వేత్త డాక్టర్ అందెశ్రీ అంత్యక్రియలలో బచ్చన్నపేట స్నేహితులు, జర్నలిస్టులు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. మేస్త్రిగా బచ్చన్నపేటలో ఎన్నో ఏళ్లు అందరితో కలిసిమెలిసి ఉన్న ఎల్లన్న ఆకస్మిక మరణం తీరనిలోటని, ఆయన ఏ లోకంలో ఉన్నా పాట రూపంలో బ్రతికే ఉంటాడని మిత్రులు కొనియాడారు. గుండెపోటుతో మృతి చెందిన అందెశ్రీ అంత్యక్రియలు ఘట్కేసర్ సమీపంలో అధికార లాంచనాలతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన స్నేహితులు గడ్డమీద శ్రీనివాస్, వేణుగోపాల్, రాజుగౌడ్, శంకర్, బాలరాజు, జర్నలిస్టులు తేలుకంటి శ్రీనివాస్, ముసిని వీర గౌడ్, బిక్షపతి, మురళి, కరుణాకర్, హరికుమార్, శ్రీనివాస్రెడ్డి, తిరుమలరెడ్డి, కోనేటి, స్వామి, బాలసిద్దులు, బాలనర్సయ్య, వెంకటేష్గౌడ్, మల్లేష్, భాస్కర్, సంతోష్కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కెటిపిపి 1,2 యూనిట్లను పరిశీలించిన : నవీన్ మిట్టల్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కెటిపిపి 1, 2 యూనిట్లను మంగళవారం రాత్రి రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ పరిశీలించారు. ఆయనతో పాటు జెన్కో సిఎండి శ్రీ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి స్థితిగతులు, యూనిట్ల పనితీరు, బొగ్గు సరఫరా, యంత్రాంగ నిర్వహణపై అధికారులు వివరాలు తెలిపారు. ఉత్పత్తి నిరాటంకంగా కొనసాగేందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. భద్రతా ప్రమాణాలు, నిర్వహణ ప్రణాళిక, యంత్రాల పనితీరును పర్యవేక్షించి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. తరువాత బొగ్గు నిల్వలు, బాయిలర్ సెక్షన్, కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అధికారులు మెరుగుదలలకు సంబంధించి పలు సూచనలు చేశారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బందిని ప్రశంసిస్తూ, యూనిట్లు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఈడి లక్ష్మయ్య, సిఈ శ్రీ ప్రకాష్, ఎస్ ఈ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.





# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

## అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరనీయమని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశం హాలులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర తొలి విద్యా శాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చరస్మరణీయమని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత ఉందన్నారు. హిందూ, ముస్లింల ఐక్యత ఆధారంగా ఆల్ బలగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయ వాదిగా పేరుగాంచారన్నారు. ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారని తెలిపారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణానంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశం అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజేందర్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, ఏఓ మురళీధర్, పర్యవేక్షకులు అబ్బాస్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం, తొర్రూరు :** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పూలమాలలు వేసి నివాళులు అర్పించి ర్యాలీ నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాములు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ఆజాద్ పలు సంస్కరణలతో విద్యావ్యవస్థకు పునాదిరాళ్లు వేశారని కొనియాడారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, విద్యారంగానికి ఆజాద్ చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. కళాశాల రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ వి.శాంతికుమార్ మాట్లాడుతూ విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ ఫిజిక్స్ విభాగ అధిపతి వై.రవీంద్రారెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాన జాతీయ విద్యా సంస్థలను నెలకొల్పడంలో ఆజాద్ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఆర్.సునీల్, డాక్టర్ సుజాత, డాక్టర్ పార్వతి, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## దొంగిలించిన సెల్‌ఫోన్‌ను బాధితునికి అప్పగించిన ఎస్ఐ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** దొంగిలించిన సెల్‌ఫోన్‌ను బాధితునికి ఎస్ఐ సృజన్‌కుమార్ అప్పగించిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన మునగాల ఉమా ప్రకాశ్ సెల్‌ఫోన్ గత ఉగాది పండుగ రోజున దొంగలించబడగా స్థానిక దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ సెల్ ఫోన్ కోదాడలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు నిర్ధారించి అక్కడి నుండి తీసుకురాగా మంగళవారం ఎస్ఐ ఊర సృజన్‌కుమార్ సెల్‌ఫోన్‌ను మునగాల ఉమాప్రకాశ్‌కు అప్పగించారు. వారితోపాటు సిబ్బంది యాకూబ్ ఉన్నారు.

## పట్టు పరిశ్రమలో ఆదర్శ విద్యార్థుల అధ్యయనం

**ప్రజాపక్షం/కాటారం;** మంలకేంద్రంలోని ఆదర్శ విద్యార్థులు స్కిల్ టూస్కిల్ కార్యక్రమంలో భాగంగా కాటారం మహాదేవపూర్ మధ్యగల అటవీ ప్రాంతంలోలోని టస్సర్ పట్టు పరిశ్రమను సందర్శించారు.ఈ సందర్భంగా పట్టు పురుగుల పెంపకం,పట్టు తీయడం,తంతు తయారీ,వస్త్రం నేయడం వంటి ప్రక్రియను ప్రత్యక్షంగా గమనించారు.అదేవిధంగా విద్యార్థులు టస్సర్ కాలనీని సందర్శించి పట్టు వస్త్రిలను తయారు చేసే విధానాన్ని,ఉపయోగించే యంత్రాలను వృత్తిదారుల జీవన శైలి లాభ నష్టాలను అనుభశబూథ్‌హఖః ఘబూ ౹ధ్యయనం చేసారు.సెరికల్చర్ అధికారి సమ్మయ్య పట్టు ఉత్పత్తి విధానం ,రైతుల పాత్ర,పట్టు పరిశ్రమ గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కలిగించే ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## గూడూరు పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసీన డిఎస్‌పి తిరుపతి రావు

**ప్రజాపక్షంజ/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను మహబూబాబాద్ డిఎస్‌పి ఎన్ తిరుపతిరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం ఆయన పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి కేసుల వివరాలు రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడి వారి విధులు దర్యాప్తు పద్దుతులను నేరాలు నివారణపై తీసుకుంటున్న చర్యలపై తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఎవరైనా అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే కఠినంగా శిక్షించాలని ఉపేక్షించేది లేదని అన్నారు.నివారణలో చురుకైన చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈతనిఖీల్లో గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్యప్రకాశ్ గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి స్టేషన్ సిబ్బంది పాల్గోనగా సిబ్బంది క్రమ శిక్షణ విధి నిర్వహణ పట్ల డిఎస్ పి సంతృప్తి వ్యక్తిం చేశారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విదానాలపై ఉద్యమించాలి

## సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి పిలుపు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** ఐక్యత పోరాటం నినాదం ఆవిర్భవించిన సిఐటియు అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు చేస్తూ కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం సిఐటియు అని తమ హక్కులు సాధించుకోవడానికి కార్మికులు ఐక్యపోరాటాలు నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి పిలుపునిచ్చారు సిఐటీయు ములుగు జిల్లా మూడవ మహాసభలు ఎండీ దావుద్ సమ్మక్క నీలాదేవి అధ్యక్షతన జరిగినవి అంతకు ముందు మేడారం రోడ్డు నుండి పీఎస్ ఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు మహాసభల ప్రారంభ సూచకంగా జిల్లా అధ్యక్షుడు దావుద్ జెండా ఆవిష్కరణ చేశారు ఈ మహాసభకు ముఖ్య అతిథిగా కాసు మాధవి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మికులు పోరాడి సాధించుకున్న29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక హక్కులను సజీవ సమాధి చేసిందని అన్నారు 8 గంటల కార్మికల శ్రమ కాలన్ని 12 గంటలకు చేస్తూ జిఓ ఇచ్చారని చెప్పారు 12గంటల పని విధానం వలన కార్మికులను అధునిక బానిసలుగా మార్చే కుట్ర చేస్తూన్నారని అన్నారు కార్మికులకు కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ తదితర సామాజిక సంక్షేమ ఆమలు చేయాలని అన్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండుబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ సందేశాలు ఇచ్చారు జిల్లా నాయకులు కొప్పుల రఘుపతి,సోమ మల్లారెడ్డి, చిట్టిబాబు శ్రావ్య తదితరులు 500 మంది పాల్గొన్నారు.

## అన్ని హంగులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ప్రజలకు ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా కూడా ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం అందుతుందని డీఎంహెచ్‌వో మల్లిఖార్జునరావు అన్నారు. మండల కేంద్రంలో సర్వే నెంబర్ 275లో గల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కెటాయించారు. త్వరలోనే మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు జరుగుతుందని తెలిపారు.ఆర్ఐ ఆంధ్రయ, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాదగిరి, బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, మధుసూధన్ రెడ్డి, పరమేశ్వరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, రాజేశ్వర్‌గౌడ్, లుక, చంద్రయ్య, ప్రసాద్, పాల్గొన్నారు.
బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించిన

## బాస్కెట్‌బాల్ కోర్టు ప్రారంభం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెటిపిపి కాలనీ డిఏవి ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, జెన్కో సీఎండి హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బాస్కెట్ బాల్ వేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను గుర్తించి, వారిలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆరోగ్య ధోరణి, జట్టు భావన పెంపొందుతుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఆధునిక సదుపాయాలతో కోర్టు నిర్మాణం చేసినందుకు అధికారులు సిబ్బందిని అభినందించారు. థర్మల్ డైరెక్టర్ రాజ శేఖర్ రెడ్డి, జెన్కో ఈడీ లక్ష్మయ్య, సీఈ ప్రకాశ్ డిఏవి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి వెండి శక్తి ఆయుధం సమర్పించిన భక్తుడు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నర్సింహస్వామి ఆలయానికి మిశ్రమ వెండితో తయారుచేసిన శక్తి ఆయుధాన్ని భక్తుడు సమర్పించినట్లు ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌కు చెందిన భక్తుడు గంగిశెట్టి రాజ్‌కుమార్, కళారాణి దంపతుల కుమారుడు గణేష్‌కు ఉద్యోగం రావడంతో మొదటినెల వేతనంతో ఆలయంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రూ.70వేల విలువైన సుమారు 458 గ్రాముల వెండితో తయారుచేయించి శక్తి ఆయుధం ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు. ఆలయ సూపరిండెంట్ వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, అనిల్‌కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

